రావి ఆకుపై అంబేద్కర్ చిత్రం

ఇనుగుర్తి, ఏప్రిల్ 14: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని కోడిరెక్కల అమూల్య రావి ఆకుపై అంబేద్కర్ చిత్రం గీసి అభిమానం చాటుకుంది. అందరివాడు అంబేద్కర్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలోనూ జిల్లా ప్రథమ స్థానం సాధించింది. సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రోగ్రాంలో డోర్నకల్, మహబూబాబాద్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్, భూక్య మురళీనాయక్ ప్రశంసాపత్రాన్ని అందించారు.

వెంకన్నకు 'గుడిపూడి' పరామర్శ

మరిపెడ, ఏప్రిల్ 14: ఇటీవల కిడ్నీ సర్జరీ చేయించుకున్న మరిపెడకు చెందిన బాషి పంగు వెంకన్నను సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు జాటోత్ బాలజీ, మాజీ కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, హతిరాం, మంద వెంకన్న, గోల్కొండ వెంకన్న, ఎడెల్లి సైదులు, ఎడెల్లి రవి, వీరాబాబు, బాషి పంగు రంజిత్ పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయానికి విరాళం

కురవి, ఏప్రిల్ 14: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి కేసముద్రం మండల కేంద్రానికి చెందిన తిరుపతిరెడ్డి కుమారుడు ఈరసాని కార్తీక్ రాజారెడ్డి రూ.లక్ష చెక్కును ఆలయ ఈఓ సత్యనారాయణకు విరాళంగా సోమవారం అందజేశారు. ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కురవి, ఏప్రిల్ 14: మండలంలోని మోద్గులగూడెం జడ్పీ హైస్కూల్‌లో 1997-1998 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన గాడిపల్లి రమేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో పదో తరగతి మిత్రబృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.26వేలు కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు. మిత్రులు విజయలక్ష్మి, మాధవి, ముంతాజ్, మలిశెట్టి వేణు, షేక్ సలీం, కొత్త వీరన్న, శ్రీను, బాలు, ఉపేందర్, పల్లా ఉపేందర్‌రెడ్డి, సోమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చిన్నగూడూరు, ఏప్రిల్ 14: మండల కేంద్రంలోని బొడ్రాయి బజార్‌లో సోమవారం జనవికాస ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్థానిక రైస్‌మిల్లు నిర్వాహకుడు బొడ్డేటి ఈశ్వర్‌రావు తన తండ్రి నర్సింహులు పేర చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జనవికాస మండల బాధ్యులు ఉపేంద్ర మాట్లాడారు. వాణి, డి.ఉపేంద్ర ఉన్నారు.

గడ్డివాము దగ్ధం

కేసముద్రం, ఏప్రిల్ 14: మండలంలోని ఇంటికన్నే గ్రామంలో 5 ఎకరాల గడ్డివాము దగ్ధమైంది. రైతు సాంబయ్య వానకాలంలో సాగుచేసిన గడ్డిని గ్రామ సమీపంలో పశువుల కోసం నిల్వ చేశాడు. ఆదివారం రాత్రి ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో దగ్ధమైంది. సుమారు రూ.30వేల నష్టం వాటిల్లినట్లు రైతు వాపోయాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

చిన్నగూడూరు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

నర్సింహులపేట: నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా

తొర్రూరు: అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్‌కు ఘన నివాళి

- జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ జయంతి
- పలు సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాలు

నమస్తే, నెట్‌వర్క్ : భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగింది. కలెక్టరేట్‌లో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రూనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌తో పాల్గొన్నారు. చిన్నగూడూరు మండలం జయ్యారంలో ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దంతాలపల్లిలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దంతాలపల్లిలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. శ్రావణ్, యాకన్న, వెంకన్న, మహేందర్, మధు, ఉప్పలయ్య, రమేశ్ పాల్గొన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నరసింహారావు, గుగులోత్ కిషన్‌నాయక్, శ్రీనివాస్, సంజీవరావు, సుధాకర్, పీరయ్య, వీరన్న పాల్గొన్నారు. దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లోని వివేకానందా సెంటర్ నుంచి కోర్టు సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. గుగులోత్ భీమా నాయక్, మరినాయక్, ఎండీ ఫరీద్, సాయి కుమార్ సూర్యప్రకాశ్, శివవర్మ, వెంకన్న , శంకర్ పాల్గొన్నారు. మహబూబాబాద్‌లోని ప్రభుత్వ గిరిజన బాలుర పాఠశాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. చీఫ్ లీగల ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ దాసరి నాగేశ్వరరావు, యాదగిరి పాల్గొన్నారు. ఇనుగుర్తిలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న స్థానిక అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బేతమల్ల చంద్ర య్య, దార్ల రామ్మూర్తి, గుజ్జునూరి బాబు రావు, చిన్నాల కట్టయ్య, గోపందాస్ కృష్ణ పాల్గొన్నారు. మరిపెడలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ నిర్మించిన సీసీ, రెయిలింగ్‌ను ప్రారంభించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల

మహబూబాబాద్ రూరల్: నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులకు టీషర్ట్స్ పంపిణీ చేశారు. యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. యువజన సంఘం అధ్యక్షుడు బాషి పంగు రంజిత్, యూత్ సభ్యులు హరీశ్, విజయ్, రాకేశ్, జగదీశ్, శ్రీకాంత్, మనోజ్, మోహన్, భాస్కర్, రాము, డేవిడ్ రాజు, మంద వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు జాటోత్ బాలాజీ, మాజీ కౌన్సిలర్స్ ఎడెల్లి పరశురాములు, ఊరుగొండ శ్రీనివాస్, హతిరాం, ఎడెల్లి సైదులు, గోల్కొండ వెంకన్న, ఏటీఎం కృష్ణ, సురేష్, వెంకన్న, మట్టె కాటయ్య, శ్రీరాములు, శ్రీను పాల్గొన్నారు. మరిపెడ మండలం అబ్బాయిపాలెంలో ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కురవి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ విప్ రాంచంద్రూనాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ పాల్గొన్నారు. సీరోలు మండలం ఉప్పరిగూడెంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు మాలోత్ నెహ్రూనాయక్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మల్లికంటి సురేశ్, కనకం బాబు, కొమ్ము ప్రసాద్, సాయికుమార్, కన్నం రాంబాబు పాల్గొన్నారు. కురవి సీపీఐ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా

డోర్నకల్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎంఈవో అంగోత్ లక్ష్మి

సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గూడూరు సెంటర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ యువజన సంఘ మండల శాఖ అధ్యక్షుడు సింగడాల వీరస్వామి, మాజీ ఎంపీపీలు నూనావత్ రమేష్, చెల్పూరి వెంకన్న, హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు పింగిళి శ్రీనివాస్ పాల్గొన్నారు. డోర్నకల్ ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి ఎంఈవో అంగోత్ లక్ష్మి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విద్యాసాగర్, పీఆర్టీయూ రాష్ట్ర కమిటీ బాధ్యులు వెంపటి నీతారాములు, శ్రీధర్, మాజీ కౌన్సిలర్ బాసిక అశోక్, ఎస్సీ, ఎస్టీ టీచర్స్ అసోసియేషన్ సభ్యులు బాబు, వీరన్న పాల్గొన్నారు. గార్ల మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం నాయకులు అలవాల సత్యవతి, వంగూరి వెంకటేశ్వర్లు, అంబటి వీరస్వామి, భూక్యా హరినాయక్, నాగరాజు పాల్గొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పాలతో అభిషేకం చేశారు. నెల్లికుదురులో మహనీయుల జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ర్యాలీ నిర్వహించి స్థానిక విశ్రాంతి భవనంలో జ్ఞానసభ ఏర్పాటు చేశారు. ఓయూ విద్యార్థి నిలిగంటి శరత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సై చిర్ర రమేశ్ బాబు, జల్ల వెంకటేశ్, గుగులోత్ బాలాజీ నాయక్, దాసరి ప్రకాశ్, నెహ్రూనాయక్, యాసం రమేశ్, హెచ్చు వెంకటేశ్వర్లు, గుట్టయ్య, హెచ్ మహేందర్, జిలుకర యాలాద్రి పాల్గొన్నారు. నర్సింహులపేటతో

గార్ల: నివాళులు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మరిపెడ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గుడిపూడి నవీన్ రావు

ఇనుగుర్తి: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సంఘం నాయకులు, విద్యార్థులు

పాటు పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీడీవో యాకయ్య, ఎస్సై సురేశ్, దేవేందర్. సత్తిరెడ్డి భిక్షంరెడ్డి, రమేశ్, వీరన్న జగదీశ్వర్, నర్సింహారెడ్డి ఉన్నారు. కేసముద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడారు. అల్లం నాగేశ్వరరావు, మాంకాల కట్టమల్లు, వల్లం దాసు రవి, అంబటి మహేందర్ రెడ్డి, చిలువేరు సమ్మయ్యగౌడ్, పొదిల నరసింహారెడ్డి, రడం వెంకన్న, దండు శ్రీనివాస్, సంజీవ ఉన్నారు. తొర్రూరులోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సర్కిల్ నుంచి పూలే సర్కిల్ మీదుగా గెస్ట్‌హౌస్ వరకు ర్యాలీ ఆకర్షణగా నిలిచింది. పంచశీల జెండాలు, నీలి జెండాలు, మహనీయుల చిత్రపటాలు ప్రదర్శించారు. గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన ఐక్యత సభలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కుల సంఘాల బాధ్యులు, విద్యావంతులు, ఉద్యోగులు, మేధావులు, లాయర్లు పాల్గొన్నారు. కొత్తగూడలో పలు సంఘాలు, పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు యాకయ్య, ఆదివాసీ సంఘాల నాయకులు ఆగబోయిన రవి, దాట్ల నాగేశ్వర్‌రావు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాజ్యం సారంగం, జిమ్మిడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నెల్లికుదురు: అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకుల నివాళులు

కేసముద్రం: నివాళులు అర్పిస్తున్న నాయకులు

గూడూరు: అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న నాయకులు

రజతోత్సవ సభను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

తొర్రూరు, ఏప్రిల్ 14: ఈనెల 27న హనుమకొండ జిల్లాలో ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ తొర్రూరు పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటీ తొమ్మిదో వార్డు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ తొర్రూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మాజీ ఎన్నమనేని శ్రీనివాస్‌రావు, పేర్ల జంపా, రాయిశెట్టి వెంకన్న, జైసింగ్, తొమ్మిదో వార్డు యువనాయకులు చకిలేల మణిరాజ్, ఇన్‌చార్జి గుమ్మడవెల్లి శ్రీనివాస్, నిమ్మల శేఖర్ పాల్గొన్నారు.

దుర్గమ్మ గుడి నిర్మాణానికి రూ.2లక్షల విరాళం

దాతలను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కేసముద్రం, ఏప్రిల్ 14: మండల కేంద్రంలోని బ్రహ్మంగారి తండాలో దుర్గమ్మ గుడి నిర్మాణానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ఆత్మ చైర్మన్ పోలెపల్లి నెహ్రూరెడ్డి, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు జాటోత్ హరీష్‌నాయక్ సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.2లక్షల విరాళం అందించారు. రూ.2లక్షలతో అమ్మవారి విగ్రహం, గుడిలోపల గంటలు, కలషం, పూజ సామగ్రి అందించనున్నారు. ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. భూమి దానం చేసిన రామోజీ, రాజేష్‌ను సన్మానించారు. చిలువేరు సమ్మయ్యగౌడ్, గుగులోత్ వీరూనాయక్, బిర్రు వెంకన్న ఉన్నారు.

గుడి పునఃనిర్మాణానికి..

విరాళం అందిస్తున్న స్నేహితులు

కేసముద్రం, ఏప్రిల్ 14: మండలంలోని ఇంటికన్నెలో కాకతీయకాలం నాటి శివాలయం పునఃనిర్మాణానికి కేసముద్రం, విలేజీ, ఇంటికన్నెకు చెందిన స్నేహితులు రూ.8లక్షలు విరాళంగా అందించారు. బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేశ్, గణపురపు రమేశ్, బోనగిరి శ్రీధర్, పెద్దగాని రాము, తొనుపునూరి జగదీశ్, ఏర్పుల కుమారస్వామి, తుంపిల్ల వెంకన్న, కోతి వెంకటరమణ, పెద్దగాని వెంకటేశ్వర్లు, చెలగోల వెంకటేష్, కేతిరి ఉప్పలయ్య, చెల్లగోల మల్లికార్జున్, కోతి శ్రీను, మల్లేశం, సందీప్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

గార్ల, ఏప్రిల్ 14: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని తీర్లాపురం సమీపంలో సోమవారం జరిగింది. మట్టిపాక శివ, గుగులోత్ ప్రకాశ్, నరికే శ్రీకాంత్ కారులో గార్ల నుంచి ఖమ్మం బయల్దేరారు. తీర్లాపురం సమీపంలో కారు బోల్తా పడింది. దీంతో మట్టిపాక శివకు తీవ్ర, శ్రీకాంత్, ప్రకాశ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ముగ్గురిని 108లో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

దళితుల గుండెల్లో చిరస్థాయిగా కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్
- గౌరారంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ
- ఏర్పాటు చేసుకున్న దళితబంధు లబ్ధిదారులు

బయ్యారం, ఏప్రిల్ 14: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ ఇన్‌చార్జి హరిప్రియ నాయక్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో దళితబంధు పథకం ద్వారా లబ్ధిపొందిన మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన 51 మంది లబ్ధిదారులు విరాళాలు వేసుకొని గ్రామంలోని సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. సోమవారం విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ దళితబంధు పథకాన్ని రూపొందించి, రూ.10లక్షల చొప్పున అందించి దళితుల జీవితాల్లో వెలుగు నింపారని తెలిపారు. సచివాలయాన్ని అద్భుతంగా నిర్మించి

గౌరారంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియా నాయక్

అంబేద్కర్ పేరు పెట్టారని, దేశంలోనే ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. బాలజీపేటలో నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసుకున్న అంబేద్కర్ విగ్రహాన్ని కమిటీ ప్రమేయం లేకుండా కాంగ్రెస్ నాయకులు తమ గొప్ప కోసం ఆవిష్కరిస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాత గణేశ్, నిర్వహణ కమిటీ సభ్యులు గంగుల సత్యనారాయణ, దేవీ వెంకన్న, వజ్జా భద్రయ్య, తాటి వెంకన్న, మహేశ్వరీ, వీరన్న, ఉపేందర్, బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య, వెంకన్న, జగన్, యాకయ్య పాల్గొన్నారు.

జయ్యారంలో..

చిన్నగూడూరు: ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి కంచెర్ల సోమయ్య స్వగ్రామమైన మండలంలోని జయ్యారం పాఠశాల ఆవరణలో సొంత ఖర్చు (సుమారు రూ.లక్ష)లతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం విగ్రహాన్ని ఎస్సై ప్రవీణ్‌కుమార్ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. స్థానిక నాయకులు కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, భిక్షపతి, వీరభద్రం ఉన్నారు.

చిన్నగూడూరు: అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్

బాలాజీపేటలో పోలీస్ పహారా మధ్య ర్యాలీలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఉద్రిక్తత నడుమ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

బయ్యారం, ఏప్రిల్ 14: మండలంలోని బాలాజీపేటలో ఉద్రిక్తత, పోలీస్ పహారా నడుమ ఎమ్మెల్యే కోరం కనకయ్య అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. గతంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్ సహకారంతో కొందరు నిర్వహణ కమిటీ, బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో విగ్రహావిష్కరణ వాయిదా వేశారు. ఇటీవల స్థానిక కాంగ్రెస్ నాయకులు విగ్రహావిష్కరణ సన్నాహాలు చేస్తుండడంతో విగ్రహ ఏర్పాటు నిర్వహణ కమిటీ సభ్యులు కష్టపడ్డా తమకు సముచిత గుర్తింపు ఇవ్వడం లేదని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. బాలాజీపేట కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు ఉండడం, గతంలోనూ రెండు వర్గాల మధ్య వాదనలు చోటుచేసుకున్న నేపథ్యంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా గార్ల, బయ్యారం పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలోని పలు చోట్ల పోలీసులు పహారా కాయడంతో గ్రామస్తులు ఆందోళన చెందారు.

గంగమ్మ, పోతరాజు విగ్రహాల బహూకరణకు అంగీకారం

చిన్నగూడూరు, ఏప్రిల్ 14: మండల కేంద్రం శివారు ఆకేరు వద్ద గంగమ్మ తల్లి ఆలయం ఇటీవల వరద ముంపునకు గురై పూర్తిగా ధ్వంసమైంది. స్థానిక యాదవ కుల స్తులు విరాళాలు వేసుకొని నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామ మాజీ ఉపసర్పంచ్ గాడిపెల్లి వెంకన్న స్మారకార్థం అతడి కుమారులు జగన్, జీవన్ గంగమ్మ విగ్రహం, సోమయ్య స్మారకార్థం అతడి కుమారుడు భరత్ పోతురాజు విగ్రహాన్ని బహూకరించేందుకు ముందుకువచ్చారు. సుమారు రూ.1లక్షా 80వేల విలువైన విగ్రహాలను అందించనున్నట్లు తెలిపారు. సంఘ నాయకులు కొమ్ము ఉపేందర్, బొల్లు నాగన్న, సురేశ్, రమేశ్, లింగయ్య, ఎల్లయ్య, వెంకన్న, వీరన్న, కృష్ణ, ఎలమంద ఉన్నారు.

ఝాన్సీరెడ్డి వర్సెస్ తిరుపతిరెడ్డి

- పాలకుర్తి కాంగ్రెస్‌లో వర్గపోరు
- ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి
- తొర్రూరు మార్కెట్ చైర్మన్ కారు స్వాధీనం

తిరుపతిరెడ్డి, ఝాన్సీరెడ్డి

తొర్రూరు, ఏప్రిల్ 14: పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు రోజురోజుకూ ముదురుతున్నాయి. ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి, తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి మధ్య సాగుతున్న వర్గపోరు ఇప్పుడు తారస్థాయికి చేరింది. పార్టీ కేడర్ బలంగా లేదని, ఇలాగే ఉంటే లోకల్ బాడీ ఎన్నికల్లో పరిస్థితులు అనుకూలంగా ఉండవని ఇటీవల ఆమెకు చెప్పగా, తిరుపతిరెడ్డిపై తీవ్రంగా ఆగ్రహించిందని, అప్పటి నుంచి ఆయనను పూర్తిగా పక్కన పెట్టినట్లు తెలిసింది. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి విజయంలో కీలకపాత్ర పోషించిన నాయకుడిని పక్కన పెట్టడంపై చర్చ జరుగుతోంది. ఈ వ్యవహారంపై ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మౌనంగా ఉండిపోవడం మరింత విమర్శలకు దారితీస్తోంది. ఝాన్సీరెడ్డి వ్యవహార శైలిపై ఇటీవల కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు పార్టీ కీలక నేతలు ఫిర్యాదు చేయగా, అప్పటి నుంచి ఆమె పట్టు తగ్గిందన్న మాట రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పార్టీలో ఆమె గ్రాఫ్ క్రమంగా క్షీణిస్తోందనే అభిప్రాయం బలపడుతోంది. కాంగ్రెస్‌లో అంతర్గత వివాదాలు ఇలాగే కొనసాగితే నియోజకవర్గంలోని స్థానిక ఎన్నికల్లో కష్టమేనని కాంగ్రెస్ నేతలే చెబుతున్నారు. కాంగ్రెస్ హైకమాండ్ త్వరగా జోక్యం చేసుకుని, నాయకత్వ మార్పులు లేదా సమన్వయ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కారును స్వాధీనం చేసుకుంది

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వ్యతిరేకత మొదలైంది. పార్టీ బలహీన పడుతోందని నియోజకవర్గ ఇన్‌చార్జి, మా పెద్దమ్మ ఝాన్సీ రెడ్డికి తెలియజేశాను. ఇది గ్రహించకుండా ఝాన్సీరెడ్డి నా మీద కోపంతో నా కారు స్వాధీనం చేసుకుంది. పీఏలు, పార్టీ నాయకులతో పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని చెప్పాను. కోపం పెట్టుకున్న ఆమె నా కారును తమ పీఏలతో స్వాధీనం చేసుకున్నారు. ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మౌనంగా ఉండటం సరి కాదు. – **హనుమాండ్ల తిరుపతిరెడ్డి, తొర్రూరు మార్కెట్ చైర్మన్**

ఎమ్మెల్యే ఎప్పుడూ ఆలస్యమేనా!

**రామచంద్రూనాయక్